

పద్మశ్రీ పిక్చర్స్
వారి
వింతకాపుర
స్క్రీన్‌ప్లే: పి. పుల్లయ్య
కథ, మాటలు : భమిడి
దర్శకుడు:

వింత కాపురం

కథా సంగ్రహం:

శ్రీనివాసరావు ఒక లక్షాధికారి. హైదరాబాదులో బర్మా కంపెనీ ప్రొప్రయిటరు. ఆయనికి విజయ ఒక్కతే కూతురు. విజయకి అందం ఉంది. అందమైన పొగరుంది.

రాఘవయ్య రిటైరయిన బడిపంతులు. పల్లెటూళ్ళో పాఠాలు చెప్పుకుంటూ బ్రతుకుతున్నాడు. ఆయనకి రాజు ఒక్కడే కొడుకు. రాజుకి వయసిచ్చిన విసురుంది. విసిగించే దొక్కు కారుంది.

శ్రీనివాసరావు, రాఘవయ్య చిన్ననాటి స్నేహితులయినా జీవితరంగంలో ప్రవేశించాక మళ్ళీ ఒకళ్ళనొకళ్ళు కలుసుకోలేక పోయారు. అయినా దొక్కుకారు ధర్మమా అని రాజు, విజయా మాత్రం చిత్రమైన పరిస్థితుల్లో కలుసుకున్నారు. విజయ పొగరు రాజుని ఆకర్షిస్తుంది. రాజు చిలిపితనం విజయ కోపాన్ని రెచ్చగొడుతుంది. బుసలు కొడుతూ వెళ్ళిపోతుంది విజయ.

రాజుకి తన కంపెనీలో వుద్యోగమిస్తాడు శ్రీనివాసరావు. తనస్నేహితుని కొడుకని తెలుసుకొని మురిసిపోతాడు. కానీ విజయ వెంటనేవచ్చి రాజుని తక్షణం డిస్మిస్ చెయ్యమని కూచుంటుంది. శ్రీనివాసరావు మేనేజరయిన వాహనం, రాజు స్నేహితుడైన అంజి పసందైన నాటకమాడి, విజయచేత మళ్ళీ రాజుని ఉద్యోగంలో చేర్పిస్తారు. రాజు విజయ కాస్త దగ్గరవుతారు. మనసకమనగ్గ ప్రేమ బయల్దేరుతుంది. ఇంతలో వచ్చిపడింది రాంభాణమ్మ !!-

రాంభాణమ్మ శ్రీనివాసరావు భార్యకి అక్కగారు. ముసలిపెళ్ళి యిష్టంలేక రాంభాణమ్మ కూతురు కమల తను ప్రేమించిన రంగరాజుతో లేచిపోతుంది. ఇంక తను ఊళ్ళో తలెత్తుకుని తిరగలేక రాంభాణమ్మ శ్రీనివాసరావు దగ్గిరికి చేరుకుంటుంది తనకూతురుకి పెళ్ళయిందనీ, అల్లుడు నేపాళంలో పెద్ద ఇంజనీరని గొప్పలు చెప్పుకుంటూ, లోపల ఏడుస్తూ హడావుడిగా తిరుగుతుంది.

కమలని మోసంచేసి అడివిలో బండాపురం అనే మారుమూల వదిలేసి రంగరాజు మళ్ళీ పిల్లల వేటకోసం పట్నం వస్తాడు. అతని చూపు విజయమీద పడుతుంది. మాయోపాయంతో రంగరాజు విజయని యెత్తుకుపోదామని చూస్తాడు. రాజు, అంజి అడ్డుపడి విజయని రక్షిస్తారు. విజయకి రాజు మీద ప్రేమ స్థిరపడుతుంది. తండ్రులిద్దరు సంతోషిస్తారు. రాజుకి విజయకి పెళ్ళి అవుతుంది. వాహనం కూతురు రమణమ్మతో అంజి పెళ్ళికూడ చేస్తా-

కానీ పగబట్టిన రంగరాజు పన్నాగంతో పెళ్ళినాటి రాత్రి విజయ రాజుని అనుమానిస్తుంది, అవమానిస్తుంది. రాజు ఎన్ని విధాల చెప్పినా నమ్మదు. పెరిగిన ఆశలు కూలిపోతాయి. దగ్గరయిన మనసులు దూరమవుతాయి. ఈ చిత్రవధ భరించలేక రాజు మరో ఉద్యోగం చూసుకొని వెళ్ళిపోతాడు రాజు నిజస్వరూపం తెలుసుకోవాలన్న పంతంతో, కోపాన్ని దాచుకొని, నవ్వు నటిస్తూ, అతను రావద్దన్నా వినిపించుకోకుండా, విజయ రాజుతో కాపురానికి బయలుదేరుతుంది.

తన కూతుర్ని లేవదీసుకుపోయిన మనిషి ఈ రాజే అని అనుమానించిన రాంభాణమ్మ గుండెల్లో రైళ్ళు పరుగెడుతాయి. కోపల దాచుకోలేక పైకి చెప్పుకోలేక, తనూ వాళ్ళ వెనకాల పరుగెడుతుంది.


స్నేహితుడికి వచ్చిన కష్టానికి తట్టుకోలేక, అతనికి ఎల్లాగైనా సాయం చెయ్యాలన్నపట్టుదలతో అంజి తన భార్యతోసహా రాజుని వెన్నంటుతాడు.

తనకూతురు అల్లుడు ఎక్కడో కాపురం చేస్తున్నారని హాయిగా కూచున్న శ్రీనివాసరావుకి రంగరాజు ఒకదొంగ ఉత్తరం రాసి మొత్తం మతిచెడగొడతాడు. వాహనంతో సహా శ్రీనివాసరావు నిమిషాలమీద వాల్తాడు.

అనుకున్న ప్రకారం అందరూ తనగూట్లోకి చేరాకని సంతోషిస్తాడు రంగరాజు । అందర్నీ అక్కడే సర్వనాశనం చెయ్యాలని ముందుకి వస్తాడు.

పగబటిన రంగరాజు కాటు వేశాడా ? రాజు విజయల బ్రతుకులు ఏమయ్యాయి ? నమ్మిమోసపోయిన కమల ఏ అగచాట్లకు గురిఅయింది? శ్రీనివాసరావు తనకూతుర్ని, అల్లుణ్ణి రక్షించుకోగలిగాడా ? రాంభాణమ్మ తనకూతుర్ని కలుసుకుందా లేదా ?

ఈ చిత్ర విచిత్రమైన ప్రశ్నలకి పసందైన సమాధానాలు మా వెండితెరపై చూడండి. –



పాటలు

పాట నెం 1.

రచన: ఆరుద్ర పాడినవారు: ఘంటసాల సుశీల కోరస్

పల్లవి: రాజు: చూడు తడాఖా!
కాదు మజాకా; నాదారికి లేదుధోకా;
విజయబృందం: చూడు తడాఖా! కాదు మజాకా!
ఆపవోయి నీ బాకా – బాకా – బాకా – బాకా – బాకా –

రాజు: మ్మే – మ్మే – మ్మే – మేకా!!

విజయ: దొక్కు కారు దొరగారూ – టెక్కు చూపుతున్నారూ –
నిక్కి నీల్గి పోటీకొస్తే – చిక్కుల్లో పడ్తారు –
బృందం: బహా చిక్కుల్లో పడతారు –
రాజు: కుర్రకారు దొరసాన్లూ –
నేర్చారు ఫేషన్లూ –
మగాళ్ళ దుస్తులు –
ధరించగానే దుష్టలేరు మీసాలూ –
ఆడదంటె నాజూకూ –
ఆ పేరే పువ్వుల రేకూ –
గయ్యాళిగా మారినప్పుడు
వెయ్యాలి ఒక బ్రేకు – ॥చూడు॥

విజయ: చేతకాని మగవాడూ – నీతిబోధ చేస్తాడు
పాతకాలపు గొప్పకుపోతే – భలే చిత్తు అవుతాడు
బృందం: ఆకతాయి పిల్లోడా – రాలుగాయి బుల్లోడా –
ఆడవాళ్ళతో డీడిక్కంటే – తింటావోయి ఖాజా!
రాజు: ఛ – ఛ – అప్పుడేటు లేదీసు – తగ్గుట ఎంతో నై
హద్దుమీరి చలగాటమాడితే – ఆట అంతతో క్లోజ్
బృందం: బాకా – బాకా – బాకా – బాకా .... మ్మే – య్యే – య

పాట నెం. 2

రచన: దాశరధి. పాడినవారు: శ్రీ ఘంటసాల క

పల్లవి: రాజు: చూపుల్లోనే కోపం_లోపల యెంతో తాపం
అయ్యయ్యో పాపం_అహ తెలిసిందిలే,
బాగా తెలిసిందిలే, అహ తెలిసి
రాజు: అలకే నీకు సింగారం_పలుకే నాకు బంగారం
చాలించాలి రుసరుసలు – అందించాలి మిసమిస
ఘుమఘుమలాడే గుబురుల్లో – ఏవో గుసగుసలా
బృందం: ఆడాలీ .... ఆడాలీ ....
రాజు: మదిలో ఆశలు పెరగాలి – ఒకరిని ఒకరు గెలవా
బృందం: గెలవాలీ .... గెలవాలీ ....

: ఏవో....ఏవో....హాయ్ కోరికలన్నీ ఊరాలీ
ం : అహా, తెలిసిందిలే, బాగా తెలిసిందిలే—అహా తెలిసిందిలే
: విరిసే వయసూ రమ్మంది – ఉడికే మనసూ పొమ్మంది
దోచిన వలపూ దాచేవు – దాగుడుమూతలు ఆడేవు –
హృదయరాణివి కావాలి – జీవితఖైదీ చేయాలి –
నను జీవితఖైదీ చేయాలి –
దం : య్యా య్యా–య్యా–య్యా–య్యా–య్యా–య్యా–య్యా య్యా
: ఈ వేషాలు నీ కోసం – యీ నాటకం నీ కోసం
మనసూ తెలిసీ మెలగాలి –
నవ్వులతోనే తేలాలి
హృదయరాణివి కావాలి, జీవితఖైదీ చేయాలి –

పాట నెం. 3

న : కొసరాజు   పాడినది : సుశీల – ఎల్. ఆర్. ఈశ్వరి.
య : ఎంతవాళ్లు – ఎంతవాళ్లూ – ఈ మగవాళ్లు –
ఎంతకైన చాలినోళ్ళు –
ప్న : ఏంతవాళ్లు – ఎంతవాళ్ళు – ఈ మగవాళ్ళు –
ఎంత కైన చాలినోళ్ళు –
య : ఆడదిఅంటే అబ్బో, చులకనగా చూస్తారు –
: సిగ్గులేక తమగొప్పను, డప్పుకొట్టుకుంటారు –॥ఎంత॥

విజయ : ఆడది వీధికివస్తే – ఇంతమొగము చేస్తారు –
కల్పన : ఆడది క్లబ్బుకువస్తే అగ్గిబుగ్గి అవుతారు –
విజయ : గడపదాటి రావద్దని కట్టడి చేస్తారు –
ఇద్దరూ : అధికారం చూపించి హూజము చలాయిస్తారు –॥ఎంత॥
విజయ : మీసమున్న మొగవాడు, తనకు స్వేచ్ఛ వున్నదని
హద్దు పద్దులేక తిరుగుతుంటాడు – అమ్మాయిల
వెంటాడుతుంటాడు –
కల్పన : క్లబ్బులో క్యాంపువేసి వున్నఆస్తి కరగదీసి
పేకాటల్లో మునుగుతుంటాడు – సీసాలను ఖాళీ
చేసుంటాడు –
విజయ : చేసుకున్న పెళ్ళాము సిగ్గు విడిచి తెగబడితే
అప్పుడు ఆ దొరగారేమంటాడు ?
తల ఎక్కడతీసి పెట్టుకుంటాడు ? ॥ఎంత॥
విజయ : సత్యభామ తోడులేందే – కృష్ణుడు గెలిచేవాడా ?
కల్పన : సావిత్రే లేక సత్యవంతుడు బ్రతికేవాడా ?
విజయ : ఆ సీతమ్మే లేకపోతే రామాయణమేముంది ?
కల్పన : ద్రౌపదమ్మ లేకపోతే భారతమేముంది ?
విజయ : భార్య తెచ్చు గౌరవం భర్తలకాధారం –
ఇద్దరూ : నూరుపాళ్ళ యదార్థం – తెలుసుకోరు మగజనం . .
॥ఎంత

పాట నెం

రచన : సి. నారాయణ రెడ్డి.   పాడినది : సుశీల – ఘంటసాల.

విజయ : అటుపానుపు – ఇటు నువ్వు –
అటు జాబిలి – ఇటు నువ్వు –
నడుమ బిడియం నలిగింది –
గడుసు పరువం నవ్వింది –

రాజా : నా చేతులే తలదిండులుగా –
సాచినాను నీకోసం –

విజయ : నా ఆశలే విరిదండలుగా –
దాచినాను నీకోసం –

రాజా : నీవున్న నా ముంగిలియే
పూలు పూచిన పీలాకాశం –   ॥ అటు॥

విజయ : నీ చూపులే వింజామరలై –
వీచెనేడు నాలోనె

రాజా : నీ నవ్వులె తెలితామరలై
పూచెనేడు నాలోన

విజయ : ఏనాటి అనుబంధాలో
తేనెలొలెకెను మనలోన –   ॥ అటు॥

రాజా : తూగుతున్నది నాహృదయం
ఆగనన్నది యీ సమయం

పాట నెం. 5

రచన : కొసరాజు   పాడినవారు : పిఠాపురం నాగేశ్వరరావు
స్వర్ణలత

అంజీ : ఎందుకు యీ బిగువులూ – ఏమిటి యీ పరుగులూ
ఊఁ–అంటే చాలూ – ఓ రాణీగారూ – నా రాణీగారూ–
సైఁ యంటానే నేను రమ్మీగారూ – నా రమ్మీగారూ –

రమ్మి : ఊఁ – అంటే చాలా – ఓ అంజియ్‌గారూ –
సైఁ యంటూ ముందుకు వస్తారా మీరూ – వస్తారామీరూ–

అంజి : పెళ్ళికాకముందంతా, చాటుమాటు సరదాలు –
మూడుముళ్లు బిగిశాక హాట్‌హాట్ సరదాలు –
తీపితీపి మురిపాలు–ససా పపా, ససా, పపా
పాట పాడుకోవాలి –
తద్దింతక తై తై య్యాని – ఆటలాడుకోవాలి –
తద్దింతకఝం – తద్దింతకఝం తద్దింతకఝం –
ఝం ఝం తకనక ఝఝం తకనక – అఝం ఝం –
ముఖానికి బొట్టందం – బుగ్గకు చిరు ముద్దందం –
వాలుజడకు పూలందం – చెంకకు బిడ్డందం –
అప్పుడే ఆనందం – మనకే పరమానందం – హాయ్ –

రమ్మి : దేశజనాభా పెరిగింది – తిండికి కరువే వచ్చింది –

ఒళ్ళుమరచిపోయి కులికామంటే –

జనాభాలెఖ్ఖలు పెంచామంటే

హోలుమొత్తం గోలుమాలులే –

అమ్మా బువ్వా – అయ్యా బువ్వ –

అమ్మా పైస – అయ్యా పైస –

ఊఁ అంటే చాలా ఓ అంజియ్‌గారూ –

అంజి : సై(యంటానే నేను రమ్మీగారు –

నా రమ్మీగారూ – హా హోయ్ –

పాట నెం. 6

రచన : శ్రీ శ్రీ పాడినది : ఎల్. ఆర్. ఈశ్వరి

కల్పన : అందుకో ఏంతవలపు – అందులో ఎంతొసొగసు –
ఎందుకో యింత బిగువు–రావోయి పొందవోయి హాయి
ఈరేయి – మరి రాదోయి – మరి రాదోయి – ॥రావో॥

కల్పన : నా కాలి అందె మ్రోగింది – నా కంటి చూపు రేగింది
గిలిగింత కొలిపి – ఒయ్యార మొలికి
నిను గెల్చుకొందునోయి – ఏయ్ . . ॥రావో॥

కల్పన : జోడించి రెండు చెక్కిళ్లు – తగిలించి వలపు సంకెళ్లు
త్రాగించి మధువు – ఊగించి తనువు
చూపింతు స్వర్గమోయి, ఏయ్ .... ॥రావో॥

తారాగణం:

కృష్ణ, పద్మనాభం, నాగభూషణం, అల్లు రామలింగయ్య, ప్రభాకరరెడ్డి, రావి కొండలరావు, జగ్గారావు, చలపతిరావు, నెల్లూరు కాంతారావు (అతిథి)

కాంచన, సూర్యకాంతం, విజయలలిత, సంధ్యారాణి, రమాప్రభ, రాధాకుమారి, సురేఖ, లక్ష్మీకాంతమ్మ అండ్ శాంతకుమారి (అతిథి)

టెక్నీషియన్లు:

కథ, మాటలు	:	భమిడిపాటి రాధాకృష్ణ
స్క్రీన్ ప్లే	:	పి. పుల్లయ్య, బి. ఏ.
పాటలు	:	శ్రీ శ్రీ, ఆరుద్ర, కొసరాజు, సి. నారాయణరెడ్డి, దాశరథి
కెమెరా	:	పి. యస్. శెల్వరాజ్
సంగీతం	:	మాస్టర్ వేణు
కళ	:	ఎస్. కృష్ణారావు సూరన్న
కూర్పు	:	కె. ఏ. శ్రీరాములు
నాట్యం	:	తంగప్ప
పాటల రికార్డింగు	:	టి. ఎస్. రంగసామి
మాటల రికార్డింగు	:	జి. జి. కె. గోఖలే

అసోసియేట్ డైరెక్టరు	:	ఓ. యస్. ఆర్. ఆంజనేయులు
స్టిల్స్	:	సత్యం (జైహింద్ స్టూడియోస్)
పబ్లిసిటీ	:	ఎన్. వి. కె. ఆర్.
స్టూడియో	:	శ్రీ సారథీ

నిర్మాత: వి. వెంకటేశ్వర్లు, బి. ఏ.

దర్శకుడు: అబ్బి

శ్రీ ఫిలింస్ విడుదల

ఈ చిత్రంలోని పాటలను కొలంబియా మరియు హెచ్. యం. వి. రికార్డులలో వినవచ్చును.

స్వతంత్ర ఆర్టు ప్రింటర్సు, విజయవాడ - 4.

వెల: 10 పైసలు


పద్మశ్రీ పిక్చర్స్ వారి
వింత కాపురం